**తపస్య సంవత్సరము** 08.11.2015

## వ్యర్థ మాటల నుండి ముక్తి వారము

**1. స్వమానము –** నేను మాస్టర్ సద్గురువును.

– భక్తి మార్గంలో గురువు ఆజ్ఞను రాయిపై గీసిన గీతలా భావించేవారు. వారు చెప్పే ప్రతి మాటను సత్‌వచన్, సత్‌వచన్ అంటూ భక్తజనులు గౌరవిస్తారు. గురువు మాటలకు ఎంతో విలువ ఉంటుంది. పరమ సద్గురువుని సంతానమైన మనము మాస్టర్ సద్గురువులము, మరి మన మాటలు ఎలా ఉండాలి...?

**2. యోగాభ్యాసం –**

1. నేను మాస్టర్ సద్గురువును అన్న స్వమాన సింహాసనంపై సదా స్థితి అయి ఉండండి.. సద్గురువు అయిన బాబా మాటలు ఎలా అయితే మహావాక్యాలో అలాగే మాస్టర్ సద్గురువైన నా మాటలు కూడా మధురంగా, కళ్యాణకారిగా మరియు వరదానిగా ఉండాలి.
2. **బాప్‌దాదా – 'ఎంతగా మీరు యోగయుక్తంగా ఉంటారో అంతగా మీ వాణిలో శక్తి నిండుతుంది.'** కావున మనం సదా యోగయుక్తంగా ఉంటూ మన వాణిలో శక్తిని నింపుకుందాము.
3. ఈ వారమంతా మనము ఏది మాట్లాడాలన్నా ముందు, "సాకార బాబా లేక అవ్యక్త బాప్‌దాదా ఈ విషయాన్ని చెప్పాలంటే ఎలా చెప్తారు?' అని ఆలోచించి తర్వాత మాట్లాడుదాము.

**3. ధారణ - వరదానీ మాటలు**

– 'మీ మాటలు రికార్డు చేసే యోగ్యంగా ఉండాలి.'
– 'మీ మాటలు వింటూ ఉంటే వన్స్ మోర్ అని అనేలా అనిపించాలి.'
– 'మీ మాటలు నిరాశతో ఉన్నవారిలో ఆశను కలిగించేలా ఉండాలి.'
– 'మీ మాటలు సుఖదాయకంగా, స్వమానదాయకంగా మరియు శుభ భావనలతో నిండి ఉండాలి.'
– '5 మాటల్లో అయ్యే దగ్గర 50 మాటలు మాట్లడవద్దు.' **– శివ భగవానువాచ**

**4. స్వచింతన -**

– నా మాటలు ఎలా ఉన్నాయి – వ్యర్థము, సాధారణము లేక శ్రేష్ఠము? రోజంతా వీటి శాతం వ్రాయండి.
– వ్యర్థ మాటలకు కారణము ఏమిటి?
– సదా సార్థకమైనవి, సమర్థమైన మాటలు మాట్లాడటం వీలవుతుందా? ఒకవేళ వీలైతే అది ఎలా?
– మాటల గురించి బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! రాబోయే సమయంలో మనం మన వాణితో లోకులకు వరదానాలను ఇవ్వవలసి ఉంటుంది. వారి దుఃఖాన్ని-బాధను హరించాలి, వారి సర్వ మనోకామనలను పూర్తి చెయ్యాలి, వారికి ముక్తి-జీవన్ముక్తి ప్రసాదాన్ని ప్రసాదించాలి. ఈ మహా కర్తవ్యాలను చెయ్యడానికి సంకల్ప శక్తితో పాటు వాణి శక్తిని కూడా జమ చేసుకోవాలి, దానిని వ్యర్థం నుండి కాపాడాలి. ఎవరి వాణి అయితే వ్యర్థం నుండి ముక్తి అయి ఉంటుందో అంటే సదా సమర్థంగా ఉంటుందో వారే భవిష్యత్తులో మాస్టర్ సద్గురువు రూపంలో ప్రసిద్ధి చెందుతారు.